# ఎటువంటి భోగి వీడెటువంటి జాణ

ఎటువంటి భోగి వీడెటువంటి జాణ వటపత్రమున నున్నవాడా వీడు || పల్లవి ||

పొదిగొన బూచిన పున్నాగ తరులలో పొదలు బుప్పొళ్ళపై బూదేనె సోనలు గదలుచు
జడివానకాలంపు బెద్దపెద్ద నదులై పారనున్నతిని కదలని నడిగడ్డ కల్పభూజంబుల పదిలమైన నీడ
బంగారు చవికెలో కదిసిన జలరాశి కన్నెకౌగిట గూడి వదలకెప్పుడు నున్నవాడా వీడు || ఎటు ||

వలనగు తావుల వాసంతికలలోన కెలకుల నరమోడ్పు గెందామరలయందు పొలయుచు
గొజ్జంగపూవుల ధూళితో లలితంపు గాలి చల్లగను కొలది మీరిన మంచి కోనేటి పన్నీటి జలములలో నున్న
జలజముఖులు దాను అలరుచు దగనేల లాడుచు నేప్రొద్దు వలపులు చల్లినవాడా వీడు || ఎటు ||

లోకము లోపలి లోలలోచనలెల్లా జోకైన తనవాలు జూపులచే జిక్కి
యీకడాకడ చూడనెఱగక నిజమైన సాకారమునకె మెచ్చగను || ఎటు ||

పైకొన్న సరసపు బలుకుల గరగించి యేకాంతమున సౌఖ్యమెల్ల జేకొనుచు
దా నీకడ దిరువేంకటేశుడై యున్నాడు వైకుంఠపతియైన వాడా వీడు || ఎటు ||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla